విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 9, అక్టోబర్ 2023

విద్యుత్ చార్జీలు తగ్గించకపోతే ప్రజాగ్రహం తప్పదు

- మోదీ జగన్‌ల పాలన ప్రజల పాలిట దుర్భిక్షం
-బీజేపీ వైసీపీ దుర్మార్గాలు ప్రజలకు చేరవేస్తాం
-ఈనెల 9 నుండి 15 వరకు విస్తృత ప్రచారం
- సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్..
- సీపీఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం : కేంద్రంలోని బీజేపీ రాష్ట్రంలోని వైసీపీ పాలనలో పేద మధ్యతరగతి ప్రజల ఆర్థిక పరిస్థితులు దుర్భిక్షంగా మారాయని సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ పేర్కొన్నారు. ఆదివారం కామ్రేడ్ నీలం రాజశేఖర రెడ్డి భవన్‌లో జాఫర్ సహా సీపీఎం జిల్లా కార్యదర్శి రామ్ భూపాల్, సీపీఐ ఎమ్ఎల్ న్యూడెమోక్రసీ నగర కార్యదర్శి వీరన్న ఆయా వామపక్ష పార్టీల నాయకులతో కలసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ మాట్లాడుతూ నాలుగున్నర ఏళ్ళక్రితం ఎన్నికల ప్రచారానికి వచ్చిన అప్పటి ప్రతిపక్షనేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తాము అధికారంలోకి వచ్చాక ఎట్టి పరిస్థితుల్లోనూ విద్యుత్ ఛార్జీలు పెంచబోమని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఇప్పటివరకు ఏడుసార్లు విద్యుత్ చార్జీలు పెంచాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం జగన్ మాటతప్పి మడమ తిప్పడంతో అన్ని వర్గాల ప్రజలు ఆర్థిక సంక్షోభంలో కూరుకు పోయారని విరుచుకు పడ్డారు. సిఎం జగన్ తండ్రి వైఎస్ రాజ శేఖర్‌రెడ్డి ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు రైతులకు ఉచితంగా కరెంటు ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు.అయితే ఆయన తనయుడు సీఎం జగన్ తన తండ్రి ఆశయాలకు తూట్లు పొడిచి వ్యవసాయ పంపు సెట్లకు స్మార్ట్ మీటర్లు బిగించే ప్రయత్నం చేస్తున్నాడని ఏకరువు పెట్టారు.విద్యుత్ చార్జీల పెరుగుదలపై బషీర్బాగ్ విద్యుత్ ఉద్యమాన్ని సీఎం జగన్ గుర్తుకు తెచ్చుకోవాలన్నారు. వ్యవసాయ పంపుసెట్లకు స్మార్ట్ మీటర్లు బిగించి రైతుల మెడలకు ఉరితాళ్ళు బిగిస్తున్నాడని వైసీపీ తన గోతిని తానే త్రవ్వుకుంటోందని విమర్శించారు. మధ్యప్రదేశ్, చత్తీస్గడ్ రాష్ట్రాల్లో స్మార్ట్ మీటర్ కేవలం 7 వేల 9 వందల రూపాయిలకు కొనుగోలు చేస్తే ఏపీలో వైసీపీ ప్రభుత్వం స్మార్ట్ మీటర్ 32 వేల రూపాయ లకు కొనుగోలు చేసి ప్రజల సొమ్మును అడ్డంగా దోచు కుంటున్నాడని సీఎం జగన్ పై నిప్పులు చెరిగారు. ఈ నేపథ్యంలో ఏపిలో స్మార్ట్ మీటర్ల సరఫరా కడప జిల్లా షిర్డీ సాయి ఎలక్ట్రికల్ సంస్థకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తోందని వైసీపీ ప్రభుత్వంపై విరుచుకు పడ్డారు.

సిపిఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్ మాట్లాడుతూ గత నాలుగున్నరేళ్లుగా సీఎం జగన్ విద్యుత్ ఛార్జీలను పెంచుతూ రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజలను ఆర్థిక సంక్షోభం లోకి నెట్టేశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి ప్రజల ఆర్థిక పరిస్థితి దుర్భరంగా మారిందని గోరుచుట్టు మీద రోకలి పోటు లా విద్యుత్ చార్జీలు పెంచుతూ ప్రజలను ఆర్థిక సంక్షోభంలోనికి కూరుకుపోయేలా చేస్తున్నాడని సీఎం జగన్‌పై నిప్పులు చెరిగారు. వెంటనే విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని లేనిపక్షంలో సీఎం జగన్‌కు ప్రజా కోర్టులో శిక్ష తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు నారాయణ స్వామి, మల్లికార్జున, కార్యవర్గ సభ్యులు కేశవ రెడ్డి, నారాయణ స్వామి,శ్రీరాములు, సంతోష్ కుమార్, నాయకులు కుల్లాయ్ స్వామి, అల్లిపీర, రాము తదితరులు పాల్గొన్నారు.

కృష్ణాజిల్లా పంపిణీపై కేంద్రం కుట్ర..

అఖిలపక్షం ఏర్పాటుచేయాలి..

సిపిఐ తాలూకా కార్యదర్శి నాగార్జున

విశాలాంధ్ర- రాయదుర్గం: కృష్ణా జలాల పంపిణీపై కేంద్ర ప్రభుత్వం కుట్ర సిద్ధమవుతు న్నదని ఏపీ ప్రభుత్వం అఖిలపక్షం సమావేశం ఏర్పాటు చేయాలనీ సిపిఐ తాలూకా కార్యదర్శి ఎం.నాగార్జున డిమాండ్ చేశారు. రాయదుర్గం పట్టణంలోని సిపిఐ కార్యాలయంలోని పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు. నాగార్జున మాట్లా డుతూ కర్ణాటక ఎన్నికల్లో లబ్ది పొందేందుకు అపరబద్ర ప్రాజెక్టు పోలవరం ప్రాజెక్టు పునరావృద్ధి లేఖలకే పరిమితం అయిం దన్నారు. ఆంధ్ర, తెలంగాణకు కొత్త ట్రిభ్యునల్ ఏర్పాటు చేయడం అన్యాయం, కృష్ణా జలాల పంపిణీపై కేంద్రం కృష్ణా జలాల పంపిణీపై తెలంగాణలో సమీక్షించడంతో వివాదం సృష్టించి రానున్న తెలంగాణ రాష్ట్ర ఎన్నికలలో లబ్ది పొందాలన్న ప్రధాని నరేంద్ర మోడీ కుట్రలను తిప్పికొట్టేందుకు అన్ని రాజకీయ పార్టీలు కలిసి రావాలన్నారు. బచావత్ ట్రిబ్యునల్ ద్వారా ఉమ్మడి ఏపీకి 812 టీఎంసీలు నీటి కేటాయింపులు ఉన్నాయన్నారు. ఏపీకి 512 టీఎంసీలు తెలంగాణకు 290 టీఎంసీలు ఉన్నాయన్నారు. రాష్ట్ర విభజన సమయానికి బ్రిటీష్ కుమార్ ట్రిబ్యోనల్ అమల్లో ఉందని, తెలంగాణ ఎన్నికలలో లబ్ధిపొందేందుకు మోడీ సర్కార్ పావులు కలుపుతున్నన్నారు. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల మధ్య జలాల పంపిణీ బాధ్యతను మళ్ళీ అదే రివ్యూ కేంద్రం కట్టబెట్టడం అన్ని రాజకీయ పార్టీల నాయకులు ప్రజలు యోచించాలన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఢిల్లీలో కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మల సీతారామన్ కలిసిన ఫలితం లేకుండా పోయిందన్నారు. ఏపీ జీవనాడి పోలవరం ప్రాజెక్టు పునరావతి కేవలం లేఖలతోనే సరిపెడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి రాయలసీమ ప్రజలకు ద్రోహం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కర్ణాటక ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు అప్పర్‌భద్ర ప్రాజెక్టు జాతీయ ప్రాజెక్టుగా గుర్తించి బడ్జెట్లో 5,300 కోట్లు కేటాయించి పనులను ఆగమేఘాలపై ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్‌కు చేస్తున్న ద్రోహం ప్రస్తుతం తెలంగాణ ఎన్నికలకు దృష్టిలో ఉంచుకొని నరేంద్ర మోడీ ప్రభుత్వం కేంద్ర మంత్రిమండలి సమావేశంలో ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం జరిగే విధంగా నిర్ణయం తీసుకోవడం బాధాకరమన్నారు. జగన్మోహన్ రెడ్డి స్పందించకపోగా పార్లమెంట్ సభ్యులు సైతం కృష్ణ జలాల విషయంలో నోరు మెదపడం నాలుగు రాష్ట్రాలకు కలిసి ట్రిబ్యునల్ ఏర్పాటు చేయాల్సి ఉండగా ఆంధ్ర తెలంగాణకు మాత్రమే కొత్త ట్రిబ్యునల్ ఏర్పాటు చేయడం మోడీ ప్రభుత్వం కుట్రలో భాగమన్నారు అదే జరిగితే తెలంగాణలో అనుమతులు లేకుండా చేపట్టిన ప్రాజెక్టులన్ని సక్రమమైపోతా యన్నారు పూర్తిగా అన్యాయం జరగడమే కాక నాగార్జున సాగర్ ఆయాకట్టుకు చుక్కనీరు అందే పరిస్థితి ఉండదని రాయలసీమ ప్రాంతాలకు నీరు అందక తీరని నష్టం వాటిల్లుతుందన్నారు కృష్ణ జలాల పంపిణీ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఆంధ్రప్రదేశ్ రైతులకు తీవ్ర నష్టాన్ని తీసుకొస్తుం దన్ని నిపుణుల మేధావులు అందరూ వ్యతిరేకిస్తున్నా రాని చెప్పారు. ఇప్పటికైనా సీఎం జగన్మోహన్ రెడ్డి రాయలసీమపై చిత్తశుద్ధితో వ్యవహరించి రాయలసీమ అభివృద్ధికి తోడ్పడాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాయదుర్గం పట్టణ కార్యదర్శి కోట్రేష్, రైతు సంఘం తాలూకా కార్యదర్శి తిప్పేస్వామి, పట్టణ ఇంచార్జ్ నర్సింహులు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీకి చరమగీతం పాడుదాం..

విశాలాంధ్ర-రాప్తాడు: మాజీ సీఎం చంద్రబాబు అరెస్టు దుర్మార్గమని టీడీపీ మండల కన్వీనర్ పంపు కొండప్ప, ప్రధాన కార్యదర్శి దగ్గుబాటి శీనా అన్నారు. చంద్రబాబు అరెస్టుకు నిరసనగా రాప్తాడు టీడీపీ కార్యాలయంలో మోకాళ్లపై నిరసన తెలిపారు. అరెస్టు రాజ్యాంగ విరుద్ధమని, సైకో పోవాలి సైకిల్ పాలన రావాలంటూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సీఎం జగన్ డౌన్, డౌన్ అన్నారు. రాష్ట్రంలో వచ్చే రానున్నది టిడిపి ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. రాజకీయ కక్షల పాలనకు చరమగీతం పాడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నారాయణస్వామి, మరూరు గోపాల్, ఎంపీటీసీ జాఫర్, కురుబ సాధికా రత రాష్ట్ర కన్వీనర్ గంగలకుంట రమణ, గంగలకుంట కిష్ట, ఇంద్ర, వెంకటరాముడు, విశ్వనాథరెడ్డి, గేట్ సత్తి, బీరన్న, రామనేపల్లి శీనా, బోగినేపల్లి రాము, దండు కేశవ, నరేష్, మహేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు జైలు నుండి బయటకు వచ్చేవరకు పోరు

విశాలాంధ్ర-రామగిరి: టిడిపి అధినేత చంద్ర బాబు అరెస్టుకు నిరసనగా శ్రీహరిపురంలో మాజీ మంత్రి పరిటాల సునీత ఆదేశాల మేరకు 26వ రోజు పరిటాల రవీంద్ర విగ్రహం వద్ద వృద్ధులు, మహిళలు, తెదేపా నాయకులు ఆదివారం రిలే దీక్షలు చేపట్టారు. బాబు తోనే నేను కార్యక్రమంలో భాగంగా హిందూ పురం పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షుడు కుంటిమద్ది రంగయ్య ఆధ్వర్యంలో ప్లకార్డులు పట్టుకొని నిరసన తెలిపారు. స్కిల్ డెవలప్మెంట్ ద్వారా రాప్తాడు నియో జకవర్గంలో ఎంతోమంది యువత లబ్ది పొందారని అక్కడ శిక్షణ పొందిన వారంతా ఉద్యోగాలు కూడా సాధించిన వారు ఉన్నారన్నారు. కానీ రాష్ట్రానికి మంచి చేస్తున్న చంద్రబాబును అన్యాయంగా జైల్లో పెట్టారన్నారు. సీఎం జగన్ దీనివల్ల తాత్కాలికంగా సంతోషపడినా.. రానున్న రోజుల్లో బాధపడాల్సి వస్తుందని టిడిపి నాయకులు హెచ్చరించారు. కార్యక్ర మంలో టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి మారుతీ ప్రసాద్ తదితరులు ఉన్నారు.

బెస్త గంగ పుత్రుల నిరసన

- చంబ్రాబు అరెస్టు దుర్మార్గపు చర్య

విశాలాంధ్ర-ఉరవకొండ : చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా ఉరవకొండలో ఆదివారం తెలుగుదేశం పార్టీ విభాగం బెస్త గంగపుత్ర కుల నాయకులు భారీ ప్రదర్శన నిర్వహించి ప్రభుత్వాన్ని వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ఎటువంటి ఆధారాలు లేకపోయిన చంద్ర బాబుపై కక్షపూరితంగా కేసులు పెట్టి జైలుకు పంపారని తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ఎటువంటి అవినీతి జరగలేదని అన్నారు. చంద్రబాబును జైలుకు పంపడమే లక్ష్యంగా తప్పుడు కేసులు పెడుతున్నా రని ఆరోపించారు. రాష్ట్రానికి, దేశానికి దిక్సూచి లాంటి వ్యక్తిని జైల్లో పెట్టి వేధిస్తున్నారని మండిపడ్డారు. రానున్న ఎన్నికల్లో నియంత పాలన కొనసాగిస్తున్న జగన్ను ఇంటికి పంపాలని పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి నిర్దోషిగా బయటికి వస్తారని తెలిపారు. కార్యక్రమంలో బెస్త గంగపుత్రుల నాయకులు, నాగన్న, కర్రీ, కాడెప్ప, రాము, శ్రీరాములు, సీర్పి వన్నూరుస్వామి, రామాంజనే యులు భాస్కర్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అవినీతి బురద అందరికీ అంటించాలనేదే సీఎం లక్ష్యం

- మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి

విశాలాంధ్ర- రాప్తాడు : అవినీతి బురద అందరికీ అంటించాలనే ఆలోచనతోనే మాజీ సీఎం చంద్రబాబును 16 నెలలు జైలులో ఉన్న సీఎం జగన్ తన అవినీతి బురదను ఇతరు లకు అంటించాలని చూస్తున్నారని అనంతపురం అర్బన్ మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి పేర్కొన్నారు. నగరంలో చంద్రబాబు అరెస్టుకు నిరసనగా రిలే నిరాహార దీక్షలు కొనసాగు తున్నాయి. దీక్షా శిబిరాన్ని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్ సందర్శించారు. ప్రభాకర్ చౌదరి మాట్లాడుతూ ఎలాంటి అవినీతి ఆరోపణలు లేకుండా, మాజీ సీఎం చంద్రబాబును అక్రమంగా రిమాండ్‌కు తరలించాలని, ఇప్పటికే నెల రోజులు పూర్తవుతోందన్నారు. జైలులో ఉంచి కేసును దర్యాప్తు చేస్తున్నామని, సిఐడి అధికారులు పేర్కొంటున్నారని, తమకు న్యాయశాఖపై నమ్మకం ఉందని, మచ్చలేని వ్యక్తిగా చంద్రబాబు బయటికి వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. అక్రమంగా అరెస్టు చేసి లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని, వైసీపీ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ మహేష్, సరోజమ్మ, డాక్టర్ లక్ష్మీప్రసాద్, రఘు, ఇజాజ్, జ్యోతి, సున్నం శ్రీనివా సులు, తలారి ఆదినారాయణ, దేవల్ల మురళి, బుల్లె శివబాల, గౌస్, గాజుల ఆదెన్న, రాజారావు, నారాయణస్వామి యాదవ్, జెఎం బాషా, సుధాకర్ యాదవ్, గోల్ల సుధాకర్ నాయుడు, వెంకటనారాయణ, రమాదేవి, బాలప్ప, లింగారెడ్డి, శ్రీనివాసరెడ్డి, వడ్డే మురళి గంగవరం అంజి పాల్గొన్నారు.

వయోజన విద్య కోర్సు తొలగింపు విరమించుకోవాలి

ఎస్కేలో ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు లేరంటూ సాకు..

వీసీ రామకృష్ణారెడ్డిని తక్షణమే రీ కాల్ చేయాలి..

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జాన్సన్ బాబు

విశాలాంధ్ర - జె ఎన్ టి యుఏ: శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో అడల్ట్ ఎడ్యుకేషన్ కోర్సును ఎత్తివేయాలని తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహ రించుకోవాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జాన్సన్ బాబుడిమాండ్ చేశారు. ఆదివారం నీలం రాజశేఖర్ రెడ్డి భవనంలో పాత్రికేయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వి.జాన్సన్ బాబు, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రమణయ్య, కుల్లాయి స్వామి మాట్లాడుతూ.. యూనివర్సిటీలో వయోజన విద్య కోర్సును మూసి వేయడానికి రంగం సిద్ధం చేసినట్టు యూనివర్సిటీ అధికారులు సిద్ధమయ్యారన్నారు. గ్రామీణ పేద విద్యార్థులు ఉన్నత విద్యను అందించడంతో పాటు ఎంతో మంది విద్యార్థులను ఉన్నత స్థాయిలో నిలిపిన ఎస్కేయూ ది అధికారులు పాలకుల నిర్లక్ష్యం కారణంగా యూనివర్సిటీ ప్రతిష్టను కోల్పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్కొక్క విభాగాన్ని మూసి వేయడానికి అధికారులు కుట్ర పన్నారన్నారు. గతంలో న్యాయశాఖ కోర్సులు రద్దు చేయాలని యూని వర్సిటీ యంత్రాంగం నిర్ణయం తీసుకోవడంతో విద్యార్థి సంఘాలు ఆందోళన కార్యక్రమంతో రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంది. ప్రస్తుతం అడల్ట్ ఎడ్యుకేషన్ కోర్సును 1985లో ఎస్కేయూలో ప్రవేశపెట్టారు అప్పటినుంచి ఇప్పటి వరకు కొనసాగుతూనే ఉంది ప్రస్తుతం అడల్ట్ ఎడ్యుకేషన్ కోర్సులో విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు..

పీజీ కౌన్సిలింగ్లో అడల్ట్ ఎడ్యుకేషన్ కోర్స్ ప్రక్రియ ఆప్షన్ చూపకపోవడంతో అధికారులు అడిగితే రేపు సంవత్సరం నుంచి అడల్ట్ ఎడ్యుకేషన్ కోర్స్ లేదని కరాకండిగా చెప్పడం హాస్యాస్పదం. యూనివర్సిటీలో ప్రొఫెసర్లు అసిస్టెంట్ ప్రొఫెసర్లు లేరనే సాకుతో కోర్సులు మూసివేయాలని తీసుకున్న నిర్ణయాన్ని తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు ప్రొఫెసర్లు లేకపోతే వాటికి భర్తీ చేసే ఆలోచన మానివేసి కోర్సులు మూసివేయాలని అనుకోవడం బాధాకరమన్నారు యూనివర్సిటీ అభివృద్ధి చేయడానికి వైస్ ఛాన్సర్ ఉన్నారా లేదంటే యూనివర్సిటీలో ఉన్న కోర్సులు అన్ని ఎత్తివేయడానికి యూనివర్సిటీకి వైస్ ఛాన్సర్గా వచ్చారా అని ప్రశ్నించారు.. యూనివర్సిటీలో ప్రధానంగా లా కోర్స్ అడల్ట్ ఎడ్యుకేషన్ కోర్స్ విద్యార్థులు వైస్ ఛాన్సలర్ అక్రమాలను ప్రశ్నిస్తున్నారన్న అక్కసుతో ఉన్న కోర్సులను తీసివేయడం బాధాకరం అన్నారు. యూనివర్సిటీలో మా ఆగడాలకు అడ్డు ఎవరూ ఉండరాదనే ముందుచూపుతో కుట్రపూరితంగా ఉండరనే నెపంతోనే అడల్ట్ ఎడ్యుకేషన్ కోర్స్ మూసి వేయడానికి వైస్‌ఛాన్సలర్ శ్రీకారం చుట్టారని మండిపడ్డారు. విసీ రామకృష్ణారెడ్డిని రీ కాల్ చేయాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి హనుమంతు జిల్లా ఉపాధ్యక్షులు వంశీ ఆనంద్ సాయి స్వరూప జిల్లా సహాయ కార్యదర్శి వెంకట్ నాయక్ అంజనేయులు జిల్లా కార్యవర్గ సభ్యులు ఉమా మహేష్ అఖిల హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శౌర్య జాగరణ యాత్ర

విశాలాంధ్ర-శింగనమల: మండల కేంద్రంలో బజరంగ్దళ్ ఆధ్వర్యంలో చేపట్టిన శౌర్య జాగరణ యాత్ర గ్రామంలోని పురవీధుల గుండా ఊరేగింపు చేసి ఘనంగా నిర్వహించారు. హిందువుల్లో చైతన్యం నింపడం కోసం, ప్రాణ త్యాగాలు అర్పించిన ఎందరో దేశభక్తుల గురించి తెలియజేస్తూ ఈ యాత్ర ముందుకు సాగింది, కార్యక్రమంలో బజరంగ్ దళ్ సభ్యులు నరేంద్ర, రమణబాబు, గ్రామస్తులు రాంభూపాల్‌రెడ్డి, ఆంజనేయరెడ్డి, సుబ్బయ్య, మధు, బాలాంజనేయులు, విజయ శంకర్‌రెడ్డి, చంద్రమోహన్, ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

విశ్రాంతి ఉద్యోగులకు ఉచిత వైద్యం

విశాలాంధ్ర-ఉరవకొండ : స్థానిక విశ్రాంతి ఉద్యోగుల భవనం నందు ఆదివారం సుశీల నేత్రాలయ మరియు సాయి ఎడ్యుకేషన్ సొసైటీ వారి సహకారం తో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. అనేకమంది విశ్రాంతి ఉద్యోగులు వైద్య శిబిరంలో కంటి పరీక్షలు చేయించుకున్నారు ఆపరేషన్లకు అవసరమైన వారిని ఎంపిక చేశారు. విశ్రాంతి ఉద్యోగుల అసోసియేషన్ అధ్యక్షులు కె.క్రిష్టప్ప మాట్లాడుతూ విశ్రాంతి ఉద్యోగుల కంటి సమస్యలను పరిష్కరించేందుకు ఈ శిబిరం ఏర్పాటు చేశామని తెలిపారు. ఎంప్లా యిస్ హెల్త్ కార్డు, డాక్టర్ వైయస్సార్ ఆరోగ్యశ్రీ కార్డు ద్వారా శుక్లాం ఆపరేషన్ ఉచి తంగా చేయిస్తున్నట్లు తెలిపారు. శిబిరంలో పాల్గొన్న డాక్టర్లకు, వైద్య సిబ్బందికి విశ్రాంతి ఉద్యోగులకు విశ్రాంతి ఉద్యోగుల అసోసియేషన్ తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు కిష్టప్ప తెలిపారు.

జిల్లాస్థాయి ఖో ఖో జట్లు ఎంపిక

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ ఎస్.కె ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం జరిగిన జిల్లా స్థాయి కోకో జూని యర్ బాలబాలికల జట్ల ఎంపికకు జిల్లా నలుమూలల నుంచి దాదాపు 250 మంది క్రీడాకా రులు హాజరయ్యారని, వ్యాయామ ఉపా ధ్యాయులు మారుతీ ప్రసాద్ తెలిపారు. ఆదివారశ్రీనం ఆయన మాట్లాడుతూ ఎంపికైన బాలుర జట్టు వి.నరేంద్ర ఆమిద్యాల, వీరశేఖర్ గుంటకల్ అభిషేక్ అనంత పురం లోకేష్ ఆమిద్యాల హరికృష్ణ మూపిడి వంశీ మోపిడి మహేంద్ర అనంతపురం అనిల్ కుమార్ ఉరవకొండ నాగలా పురం అంజి నాగలాపురం మహేంద్ర నాగలాపురం లోకేష్ తాడిపత్రి ఉరవకొండ గౌతమ్ ఉరవకొండ అజయ్ కుమార్ ఉరవకొండ జి సుదర్శన్ కొండాపురం గణేష్ ఉరవకొండ అదేవిధంగా బాలికల జట్టు కే.సంధ్య నాగలాపురం స్వప్న నాగలాపురం హారిక నాగలాపురం సోనిక నాగలాపురం మౌనిక ఆమిద్యాల సునీత మోపిడి రాజ్యలక్ష్మి ఉరవకొండ వర్షాలు మూపిడి ఐశ్వర్య నాగలాపురం తేజస్విని తాడిపత్రి మమత అనంతపురం రషీద గుంతకల్ సంధ్య మోపిడి శాంతి ఉరవకొండ శ్రావణి ఉరవకొండ చైతన్య ఉరవకొండ ధనలక్ష్మి నాగలాపురం రితిష్య ఎంపికైనట్లు తెలిపారు. కార్యక్రమంలో అనంతపురం రాష్ట్ర కో కో సంఘము ఉపాధ్యక్షులు ఎం పుల్లారెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు రాజేష్ రాంభూపాల్,ప్రభాకర్ మంజునాథ్, జనార్దన రాఘవేంద్ర, సురేష్, మాధవి శర్మాస్,నాగరాజు పాల్గొన్నారు. ఎంపికైన జిల్లా జట్టు ఈనెల 19వ తారీఖున చిత్తూరు జిల్లాలో యాదమరిలో జరిగే రాశి స్థాయి పోటీలలో పాల్గొంటుందని వారు తెలిపారు.

మెడికల్ అండ్ హెల్త్ మినిస్ట్రీరియల్ కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: అనంతపురం జిల్లా మెడికల్ అండ్ హెల్త్ మినిస్ట్రీయల్ నూతన కార్యవర్గ సమావేశానికి గిరిజా మనోహర్. ఏ .ఓ కే.రమణ అధ్యక్షత వహించడం జరిగినది. ఆదివారం స్థానిక జిల్లా వైద్యాధిక శాఖ అధికారి కార్యాలయంలో మెడికల్ అండ్ హెల్త్ మినిస్ట్రియల్ నూతన కార్య వర్గాన్ని ఎన్నికల సమావేశాన్ని నిర్వ హించారు. ఈ సమావేశంలో అనంతపురం జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా జి.ఎస్ మక్బుల్ అహ్మద్, జనరల్ సెక్రటరీగా ఎస్.నాగేంద్ర, అసోసియేట్ ప్రెసిడెంట్ టి.శ్రీని వాస్ కుమార్, ట్రెజరర్ జే.దామోదర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సి..నాగరాజు వైస్ ప్రెసిడెంట్స్ పి.మాధవి లత, ఎస్.షేక్షావలి, పి.శ్రీనివాసులు, ఈ.రంగనాథ్, ఆర్.కమలా కర్ రాజు, జాయింట్ సెక్రటరీలుగా జి.పవన్ కుమార్, సి.శ్రీనివాసులు, దాదా అజిత్, ఎం.అశోక్‌కుమాం, ఎన్.రమాదేవి వారిని ఎనుకున్నారు.

ఏపీకి జగనన్న ఎందుకు కావాలంటే..

విశాలాంధ్ర-శింగనమల: ముఖ్యమంత్రి జగనన్న ఎందుకు కావాలంటే సమావేశంలో ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, ఎంపీ తలారి రంగయ్య, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విద్య సలహాదారు ఆలూరు సాంబశివ రెడ్డి, జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య రాష్ట్ర నాటక అకాడమీ చైర్మన్, సి,హెచ్, ప్రమీల పాల్గొన్నారు మన రాష్ట్రానికి జగనన్న ఎందుకు కావాలంటే బడుగు బలహీవర్గాలకు చట్ట సభలలో 50శాతం రిజర్వేషన్లు కల్పించినందుకు, అలాగే మహిళలకు దిశ చట్టం ఏర్పాటు చేసినందుకు,ప్రజల ఆరోగ్య సంరక్షణ కొరకై జగనన్న ఆరోగ్య సురక్ష ఏర్పాటు చేసినందుకు, ప్రజల సంక్షేమ కోసం నవరత్నాలు కల్పించినందుకు,రాష్ట్రంలోని ప్రతి ఒక్క కుటుంబానికి అండగా నిలబడేందుకు, మన రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రానికి కావాలని, అందుకే 2024 ఎన్నికలలో మళ్ళీ మన జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకోవాలని, కోరారు. సమావేశంలో ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచ్లు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దళితులపై దాడులు చేయడం ఘోరం

జనసేన మహిళ నాయకురాలు శశిరేఖ,,,

విశాలాంధ్ర-శింగనమల: సింగనమల నియోజకవర్గం గార్లదిన్నె మండలం ముకుందాపురం గ్రామంలో దళిత నాగరాజు పై జరిగిన దాడిని జనసేన మహిళా నాయకురాలు శశిరేఖ ఖండించారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగ విలువలను కాలరాసేలా దళితులపై జరుగుతున్న దాడులను గమనిస్తే ఇది ఎస్సీ నియోజకవర్గమా? లేక అగ్రవర్ణాల నియోజకవర్గమా? అనేది స్పష్టంగా తేలాలని మండిపడ్డారు. ముకుందాపురం గ్రామంలో వైసీపీ ప్రభుత్వం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి భర్త ఆలూరు సాంబ శివారెడ్డిని దళిత నాగరాజు స్థానిక సమస్యలపై ప్రస్తావిస్తే సమాధానం చెప్పకుండా సాంబశివరెడ్డి ఆయన అనుచరులు హేళన చేస్తూ కులం పేరుతో దళిత నాగరాజును దూషిస్తూ నెట్టివేసిన ఘటనను తెలుసుకొని.. శశిరేఖ ఆయనను పరామర్శించారు. అనంతరం మాట్లాడుతూ శింగనమల నియోజకవర్గానికి జొన్నలగడ్డ పద్మావతి ఎమ్మెల్యే నా? లేక ఆలూరు సాంబశివరెడ్డి నా? అని ప్రశ్నించారు. గ్రామ సమస్యలపై ప్రశ్నించిన దళిత నాగరాజుపై ఎమ్మెల్యే భర్త సాంబశివారెడ్డి ఆయన అనుచరులు అనుచిత వ్యాఖ్యలు చేసి కులం పేరుతో దూషించడం దారుణ మన్నారు. నిందితేడులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాబోవు రోజులలో వైసిపి ప్రభుత్వాన్ని ప్రజలు ఇంటికి పంపిస్తారని జోస్యం చెప్పారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 9, అక్టోబర్ 2023

పెనుకొండ ఎమ్మెల్యే కారుపై డిటోనేటర్ విసిరిన ఆగంతకుడు

- పేలని బాంబు..
- యువకుడిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్న పోలీసులు
- ప్రజలు, జగనన్న ఆశీర్వాదంతో ప్రాణాలతో బయటపడ్డా ..
- ఎమ్మెల్యే మాల గుండ్ల శంకర నారాయణ

విశాలాంధ్ర-గోరంట్ల: పెనుగొండ, ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర నారాయణ కారుపై ఆదివారం ఆగంతకుడు ఎలక్ట్రికల్ డిటోనేటర్‌ను విసరాడు. గోరంట్లలో జరిగిన ద్విచక్ర వాహన ర్యాలీ అనంతరం గడపగడప కార్యక్రమానికి గద్దం తాండా పంచాయతీలోని కల్లి తండ గ్రామానికి చేరుకొని తన వాహనం దిగి కొంత దూరం వెళ్లగానే పక్కనే ఉన్న ఆగంతకుడు ఎలక్ట్రిక్ డిటోనేటర్లను ఎమ్మెల్యే వాహనంపై విసరడంతో డ్రైవర్ గమనించి వెంటనే పోలీసులకు సమాచారమిచ్చాడు. సిఐ సుబ్బరాయుడు వాటిని తీసుకొని వెంటనే అతడిని పోలీస్ వాహనంలో ఎక్కించు కొని పోలీస్‌స్టేషనుకు తరలించారు, అయితే ఈ సంఘటనతో ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. ఘనంగా జరుగుతున్న గడపగడప కార్యక్రమంలో ఇలాంటి సంఘటన జరగడం దురదృష్టకరమని ప్రజలు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశీర్వాదంతో తాను బయటపడ్డానని ఎమ్మెల్యే మాల గుండ్ల విలేకరుల సమావేశంలో తెలిపారు. ఐదేళ్లుగా పెనుకొండ నియోజకవర్గంలో ఎలాంటి ఫ్యాక్షనుకు తావివ్వకుండా ముఖ్యమంత్రి సంక్షేమ పాలన అందిస్తూ ఉంటే గిట్టని వారు ఓర్వలేని వారు ఇలాంటి వాటికి ఒసిగట్టారని, పూర్తిస్థాయిలో పోలీసులు విచారణ జరిపి నిజానిజాలు బయటకు తీయాలని కోరారు. సిఐ సుబ్బరాయుడు మాట్లాడుతూ సోమందేపల్లి మండలం గుడిపల్లి గ్రామానికి చెందిన హరిజన గణేష్ తండ్రి తిమ్మయ్య అను అతను నాసన్‌లో రాళ్లు తొలగించే వాహన డ్రైవర్‌గా పనిచేస్తున్నాడని, ఆదివారం అతిగా మద్యం సేవించి వెళ్లడంతో కాంట్రాక్టర్ రమణ పనికివద్దని తెలపడంతో, సోమందేపల్లి మండలం నుండి వాహన ర్యాలీకి వస్తున్న ద్విచక్ర వాహనాలలో వచ్చి ర్యాలీలో పాల్గొని మళ్లీ కల్లితాండాకు చేరుకొని తన జేబులోని డిటోనేటర్లను విసిరాడని, దీనిపై పూర్తిస్థాయిలో విచారణ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఎస్పీ ఎస్ వి మాధవరెడ్డి పెనుకొండ డి.ఎస్.పి హుస్సేన్ పీరా గోరంట్ల పోలీస్‌స్టేషన్‌కు చేరుకొని ఘటనపై సిఐ సుబ్బరాయుడుతో సమీక్షించారు, విలేకరులతో మాట్లాడుతూ అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని పూర్తిస్థాయిలో విచారణ అనంతరం వివరాలు మీడియాకు వెల్లడిస్తామని తెలిపారు. సంఘటన సోషల్ మీడియాలో దావనంలో వ్యాపించడంతో తీవ్ర సంచలనం రేపింది.

ప్రజా సంక్షేమం.. జగన్మోహన్ రెడ్డికే సాధ్యం

ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

విశాలాంధ్ర-ఓబుళదేవరచెరువు: ప్రజా సంక్షేమ పథకాలు కొనసాగింపు వైఎస్ జగన్మోహన్ రెడ్డితోనే సాధ్యమని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి స్పష్టం చేశారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో 'మా నమ్మకం నువ్వే జగనన్న' ఆంధ్రాలో ఎందుకు జగన్ కావాలి కార్యక్రమంపై ఎమ్మెల్యే దుద్దుకుంట ఓడిసి, నల్లమాడ, అమడగూరు మండలాల ప్రజా ప్రతినిధులు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వాలంటీర్లతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ.. దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాలనను మైమరపిస్తూ యువనేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి అనేక ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టారన్నారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, వృద్ధాప్య, వితంతు పెన్షన్లు, అమ్మ ఒడి, వైఎస్సార్ ఆసరా, జగనన్న ఆరోగ్య సురక్ష, నాడు - నేడు ఇలా ఎన్నో సంక్షేమ పథకాలను పేదల అభ్యున్నతి కోసం తీసుకొచ్చారని చెప్పారు. నాడు-నేడుతో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలే మారిపోయి, కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల బోధనను ప్రతిష్టాత్మకంగా అమలు చేసారని వివరించారు. పుట్టపర్తి నియోజకవర్గ పరిధిలోని మండలాల గుండా వెళ్లిన నాలుగు లైన్ల రహదారులు, గ్రీన్ ఫీల్డ్ హైవే జాతీయ రహదారుల విస్తరణ వైసీపీ ప్రభుత్వంతోనే సాధ్యమైందన్నారు. ప్రజా సంక్షేమ పథకాలు కొనసాగాలంటే 2024 ఎన్నికల్లో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాల్సిందేనని ఆకాంక్షించారు. గత తెలుగుదేశ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని, ఒత్తిమాటలతో కాలక్షేపం చేశారని ఆయన విమర్శించారు. సమావేశంలో కన్వీనర్ రాజు నాయుడు, టౌన్ కన్వీనర్ కోళ్ల కృష్ణారెడ్డి, జడ్పీటీసీ కుర్లి దామోధర్ రెడ్డి, ఎంపీపీ తుమ్మల పర్వీన్ భాను, వైస్ ఎంపీపీ లక్ష్మీదేవి, సింగిల్ విండో అధ్యక్షులు ఎద్దుల రామసుబ్బారెడ్డి, తుమ్మల షామీర్ భాష, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు చింతా రామచంద్రారెడ్డి, సర్పంచులు గోవిందు, తొట్లి రంగారెడ్డి, జగన్మోహన్ చౌదరి, వెంకటరమణ, చిట్వేల్ బాబా ఫక్రుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

వైకాపా మండల కన్వీనర్‌గా ఫయాజ్ అహ్మద్

విశాలాంధ్ర-తలుపుల: మండలం వైకాపా మండల కన్వీనర్‌గా ఫయాజ్ అహ్మద్ రెండోసారి ఎంపికయ్యారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి శాసనసభ్యులు పీవీ సిద్ధారెడ్డికి తలుపుల మండలం వైఎస్ఆర్సిపి నాయకులకు, కార్యకర్తలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీని బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. జగన్మోహన్‌రెడ్డిని సీఎం చేయడమే లక్ష్యంగా ఉన్నామని తెలియజేశారు.

చంద్రబాబుకు బడుగు బలహీన వర్గాలు బాసట

విశాలాంధ్ర-పెనుకొండ: నారా చంద్రబాబు నాయుడి అక్రమ అరెస్టు, పార్టీ శ్రేణులపై జరిగిన దమనకాండ, జగన్ రెడ్డి కక్షపూరిత రాజకీయాలకు నిరసనగా బాబుతో నేను కార్యక్రమం సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు, బికే.పార్థసారథి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివారం మేము సైతం అంటూ రజక, బెస్త, నాయిబ్రాహ్మణ, కటిక సాధికార కమిటీ సభ్యులు రిలే నిరాహార దీక్ష 26వ రోజు చేపట్టారు. వక్తలు మాట్లాడుతూ ప్రజల మద్దతు చంద్రబాబు నాయుడికి, తెలుగుదేశం పార్టీకే ఉందన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు బడుగు బలహీన వర్గాలకు ఆదరణ పథకం కింద పనిముట్లు ఇచ్చి ఆదుకొని వారి జీవన శైలిని మార్చిన ఘనుడని, అలాంటి వ్యక్తిని రాజకీయ కక్షతో జైలులో ఉంచడం దారుణం అన్నారు. కార్యక్రమంలో రోద్దం నరసింహులు, కేశవయ్య, చిన్న వెంకటరాముడు, సుబ్బు రత్నమ్మ, చిన్నపయ్య, జివిపి నాయుడు, టీడీపీ నాయకులు, తెలుగుదేశం పార్టీ అనుబంధ కమిటీల సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

దృష్టి లోపాలకు చికిత్స చేసుకోవాలి

కంటి వైద్య నిపుణులు డాక్టర్ నరసింహులు

విశాలాంధ్ర-ధర్మవరం: దృష్టి లోపాలు ఉంటే వెంటనే వైద్య చికిత్సలు చేసుకోవాలని, లేనియెడల కంటి చూపు మందగించడం, చూపును కోల్పోవడం జరుగుతుందని కంటి వైద్య నిపుణులు రిటైర్డ్ అంధత్వ నివారణ అధికారి డాక్టర్ ఎస్.నరసింహులు పేర్కొన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ కంటి పట్ల జాగ్రత్తలు వహించాలని, కంటి సమస్య వచ్చినప్పుడు ఆలస్యం చేయకుండా కంటి వైద్యునితో వైద్య చికిత్సలు చేయించుకుని కంటి అద్దాలు ఉపయోగించాలని తెలిపారు. ప్రస్తుత సమాజంలో విద్యార్థులు టీవీ, సెల్‌ఫోన్‌లు ఎక్కువగా ఉపయోగిస్తూ, అనేక ఇబ్బందులు పడుతున్నారని, దీనికి పరోక్షంగా చదువులో వెనుకపడటం జరుగుతోందని తెలిపారు. ఉపాధ్యాయులు తరగతి గదిలో విద్యార్థుల అందరికీ బ్లాక్ బోర్డ్ కనపడుతోందా? లేదా? అన్న విషయాన్ని గమనిస్తే, సులభంగా కంటి సమస్య ఉన్న విద్యార్థులను గుర్తించే అవకాశం ఉందని తెలిపారు.

ఆర్‌డీటీ సంస్థ ద్వారా క్రికెట్ పోటీలు

- ధర్మవరం గెలుపు పట్ల హర్షం

విశాలాంధ్ర-ధర్మవరం: మడకశిరలో ఆర్‌డిటి వారు నిర్వహిస్తున్న ఏపిఎల్ టోర్నమెంట్‌లో భాగంగా అండర్ 15 బాలుర విభాగంలో ధర్మవరం, పెనుకొండ జట్ల మధ్య జరిగిన క్రికెట్ మ్యాచ్లో ధర్మవరం జట్టు ఘన విజయం సాధించడం పట్ల కోచ్ రాజశేఖర్ హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం మాట్లాడుతూ మొదట టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ధర్మవరం జట్టు 40 ఓవర్లలో458 పరుగులు భారీ స్కోర్ చేసిందని తెలిపారు. ధర్మవరం జట్టులోని తేజేశ్వర్ రెడ్డి 114 బంతుల్లో 194 పరుగులు, లక్ష్మీనరసింహ 68 బంతుల్లో 113 పరుగులు, నంద కిషోర్ 30 బంతుల్లో 71 పరుగులు చేశారని తెలిపారు. ఆ తర్వాత బ్యాటింగ్ చేసిన మడకశిర జట్టు 19 పరుగులకే ఆలౌట్ అవడంతో ధర్మవరం జట్టు 439 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించిందని తెలిపారు. ధర్మవరం జట్టులోని లోకనాథ్ రెడ్డి 4 వికెట్లు మధు నాయక్ 3 వికెట్లు చేసి ధర్మవరం జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. అనంతరం ధర్మవరం క్రికెట్ క్రీడాకారులు ధర్మవరం జట్టు విజయం పట్ల శుభాకాంక్షలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

ఎన్ని కుట్రలు పన్నిన టీడీపీదే అధికారం ..

: మడకశిర మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర - అగళి : వైకాపా ప్రభుత్వం ఎన్ని కుట్రలు పన్నిన వచ్చే ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీదే అధికారమని మాజీ ఎమ్మెల్యే ఈరన్న విమర్శించారు. మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి చంద్రబాబుకు మద్దతుగా మేము సైతం అంటు ముత్తేపల్లి నుండి హాలికెర ఆంజనేయస్వామి దేవస్థానం వరకు పాదయాత్ర నిర్వహించారు. ఆంజనేయస్వామి దేవస్థానంలో నారా చంద్రబాబు నాయుడు త్వరగా బయటికి రావాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఈరన్న, రాష్ట్ర వక్కలిగా కన్వీనర్ వి ఎం.పాండురంగప్ప మాట్లాడుతూ చంద్రబాబును జైలుకు పంపి 30 రోజులైన స్కిల్ డెవలప్మెంట్ లో అవినీతిపై సీఐడీ కోర్టుకు ఒక్క ఆధారం కూడా చూపలేకపోయిందని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వక్కలిగా కన్వీనర్ పాండురంగప్ప, మాజీ ఎంపీపీలు రామకృష్ణ, ఆదినారాయణ, అశ్వత్థామప్ప, మాజీ సర్పంచ్ శివలింగప్ప, ఎంపీటీసీ నగోజి, మాజీ కో ఆప్షన్ మెంబర్ ఆలీఖాన్, వార్డ్ మెంబర్ ఉమేష్, మాజీ మండల్ కన్వీనర్ గోవిందప్ప, చిదానందప్ప, క్యాతప్ప, థ్రిల్లర్ మంజు, పూజరప్ప, గోవింద్, రంగాధమ, నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

ఎస్సై లింగన్నను కలిసిన సర్పంచులు..

విశాలాంధ్ర-నల్లచెరువు: నల్లచెరువు మండలం సర్పంచుల సంఘం అధ్యక్షులు దాసరి శ్రీనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో మండలంలో నూతనంగా ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన లింగనను ఆదివారం మండల సర్పంచులు, నాయకులు మర్యాదపురకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఎస్సైని పూలమాలలతో, పుష్పగుచ్ఛాలతో శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ యూసుఫ్, విష్ణువర్ధన్‌రెడ్డి, అలీఖాన్, వైసీపీ నాయకులు ఉత్తన్న, రఫీ, వై.రమణారెడ్డి, కృష్ణారెడ్డి, శంకర, రమణ పాల్గొన్నారు.

చంద్రబాబుకు బాసటగా నిలవండి

వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపుదాం

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ పట్టణ కేంద్రంలో స్థానిక నాయకులు కార్యకర్తలతో కలసి ఆదివారం, వారపు సంత, కోర్ట్ రోడ్ శ్రీకృష్ణదేవరాయ సర్కిల్ మరియు అంబేద్కర్ సర్కిల్ మీదుగా వెళ్లి కరపత్రాలను పంచుతూ నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు గురించి తెలియచేస్తు బాబుతో నేను అని చాటి చెబుదాం అంటూ కరపత్రాలను పంపిణీ చేసి, చంద్రబాబు నాయుడుకి మద్దతుగా 9261292612 నెంబర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వండి అని స్థానికులను కోరారు. టీడీపీ రాష్ట్రకార్యనిర్వాహక కార్యదర్శి సవిత మాట్లాడుతూ చంద్రబాబుకు బాసటగా నిలవండి అన్యాయాలు అక్రమాలతో కూడుకున్న వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపే బాధ్యత తీసుకోవాలన్నారు. విజ్ఞులైన ప్రజలు మేల్కొనాలని, రాష్ట్రంలో పరిపాలన అధోగతి అయిందని దారితప్పి వ్యవహరిస్తున్న వ్యక్తులను ఇంట్లో కూర్చోబెట్టడానికి అదరూ సహకరించాలని కోరారు. వచ్చే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని ఆదరించి వైసీపీ ప్రభుత్వాన్ని మట్టి కరిపిద్దాం అంటూ నినాదాలు చేస్తూ అందరికీ కరపత్రాలు పంపారు. చంద్రబాబుకు జరిగిన అన్యాయాన్ని తెలియజేస్తూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో ప్రజాస్వామ్యం మంటకలుస్తోంది : టీడీపీ నేతలు

విశాలాంధ్ర-ధర్మవరం: రాష్ట్రంలో వైసీపీ పాలనలో ప్రజాస్వామ్యం మంట కలుపుతోందని టిడిపి నాయకులు కమతం కాటమయ్య, పరిశే సుధాకర్, బొట్టు కృష్ణ, కేశగాల్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆదివారం టిడిపి నాయకులు టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరెస్టు చేసి జైల్లో నిర్బంధించినందుకు నిరసనగా చెరువులో జల దీక్ష చేపట్టారు. అనంతరం టిడిపి నాయకులు మాట్లాడుతూ ప్రత్యర్థులను ప్రతిపక్షాలను అణచివేయాలనే ఒక కక్ష సాధింపుతో కుట్రలు పడడం దారుణమన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య, విద్య ,వైద్య, విద్యార్థుల చదువులు, రాష్ట్ర ప్రజల కష్టాలను తెలుసుకోకుండా, అధికారం ఉంది కదా అని ఇలాంటి ఘటనకు పాల్పడడం సరైన పద్ధతి కాదన్నారు. పోలవరాన్ని ఆపేసి, రాష్ట్ర విభజన హామీలను తుంగలో తొక్కి, రాష్ట్ర ప్రయోజనాలను నాయకులు మంత్రులు తమ స్వార్థం కోసం ఢిల్లీ పెద్దల వద్ద తాకట్టు పెట్టడం నిజం కాదా అని ఆరోపించారు. చంద్రబాబు నాయకుని విడుదల చేసేంతవరకు ఆందోళనలు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో గోశాల శ్రీరాములు, అద్ర మహేష్, మాధవ రెడ్డి, టైలర్ గోపాల్, తోట నారాయణస్వామి, తోట వాసుదేవా, నాగేంద్ర, ఆనంద్ రెడ్డి, మండల సురేష్, హరి, శంకర్ పాల్గొన్నారు.

బాబుతో నేను కరపత్రాల పంపిణీ

విశాలాంధ్ర-పెనుకొండ: స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద ఆర్టీసీ బస్సులలో ప్రయాణికులకు టీడీపీ నాయకులు తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు గురించి .. బాబుతో నేను కరపత్రాలను పంపిణీ చేశారు. చంద్రబాబు నాయుడికి మద్దతిస్తూ 9261292612 నెంబర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి రోద్దం నరసింహులు, సుబ్బరత్నమ్మ, చిన్నప్పయ్య, అనసూయమ్మ, లీలావతమ్మ, పట్టణాధ్యక్షురాలు బోయ గాయత్రి, సువర్ణమ్మ, రత్నమ్మ పాల్గొన్నారు.

గోరంట్లలో వైసీపీ భారీ బైక్ ర్యాలీ ...

విశాలాంధ్ర-గోరంట్ల: గోరంట్ల లో గడపగడపకి మన ప్రభుత్వం 200 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా వైసిపి నాయకులు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పెనుగొండ శాసనసభ్యులు మాలగుండ్ల శంకర్ నారాయణ హాజరయ్యారు. పట్టణంలోని భారత్ పెట్రోల్ బంక్ నుండి పెద్ద ఎత్తున భారీ సంఖ్యలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు గుమ్మయ్య గారి పల్లి వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం గద్దం తండా పంచాయతీలో జరగబోవు గడపగడపకి మన ప్రభుత్వం కార్యక్రమానికి తరలి వెళ్లారు. కార్యక్రమంలో జడ్పిటిసి పాలే జై రామ్ నాయక్, వైస్ ఎంపీపీలు నాగభూషణ్ రెడ్డి, రామలక్ష్మి సత్యనారాయణ, గోరంట్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ సరోజనాగేనాయక్, ఉపసర్పంచ్ రాజారెడ్డి, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ పాటూరు శంకర్ రెడ్డి, అగ్రి అడ్వైజరీ కమిటీ చైర్మన్ రామకృష్ణారెడ్డి, సచివాలయం మండల కన్వీనర్ సమరసింహా రెడ్డి, నార్సింపల్లి శివారెడ్డి, జడ్పీ కో ఆప్షన్ సభ్యులు డాక్టర్ భాషా సర్పంచులు పాల్గొన్నారు.

ఉరేసుకుని జూ.లైన్‌మన్ ఆత్మహత్య

విశాలాంధ్ర-గుడిబండ: శంకరగల్లు గ్రామానికి చెందిన విజయ్ కుమార్ ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. గ్రామానికి చెందిన రంగదామప్ప కుమారుడు విజయ్ కుమార్(26) శంకరగల్లు గ్రామ సచివాలయంలో జూనియర్ అసిస్టెంట్ లైన్‌మన్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. శుక్రవారం రాత్రి తన ఇంట్లోనే ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసులు కేసు నమోదు చేశారు.

చౌలూరు రామకృష్ణా రెడ్డికి ఘన నివాళి

విశాలాంధ్ర - హిందూపురం: చౌలూరు గ్రామంలో ఆదివారం వైసిపి మాజీ సమన్వయకర్త స్వర్గీయ చౌలూరు రామకృష్ణారెడ్డి ప్రథమ వర్ధంతి నిర్వహించారు. పలువురు నాయకుడు హాజరై ఘననివాళిలు అర్పించారు. దివంగత ముఖ్యమంత్రి వైయస్సార్‌కు, ఆయన తనయుడు సీఎం జగ న్మోహన్‌రెడ్డికి వీర విధేయుడుగా ఉంటూ వైసిపి బలోపేతం కోసం ఎంతగానో కృషిచేసిన రామకృష్ణారెడ్డి మన ముందు లేకున్నప్పటికీ ఆయన సేవలు చిరస్థాయిగా ఉన్నాయని గుర్తుచేసుకున్నారు.

పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-కదిరి: పట్టణ ప్రజలు అనుమానాస్పద వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సీఐ డివి నారాయణరెడ్డి పేర్కొన్నారు. విలువైన వస్తువులు నగదు బంగారు అవసరమైన మేరకు తమ వద్ద ఉంచుకొని మిగతావి లాకర్లలో భద్రపరుచు కోవాలన్నారు. బయట ప్రదేశాలకు వెళ్లే సమయంలో పోలీసులకు సమాచారమిస్తే పోలీసులతో నైట్‌బీట్ నిర్వహిస్తామన్నారు. మహిళలు ఉదయం సాయం త్రం వాకింగ్ వెళ్లే సమయంలో బంగారు ఆభరణాలు భద్రంగా ఉంచుకోవాలని చెప్పారు.

10న జిల్లా స్థాయి హ్యాండ్ బాల్ ఎంపిక

విశాలాంధ్ర-ధర్మవరం: అనంతపురం జిల్లా కళ్యాణ్ దుర్గం కరణం చిక్కప్ప హై స్కూల్‌లో ఈనెల 10వ తేదీన జిల్లాస్థాయి హ్యాండ్ బాల్ జూనియర్ బాయ్స్ అండ్ సీనియర్ ఉమెన్స్ ఎంపికలు నిర్వహిస్తున్నట్లు జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి శివశంకర్ తెలియజేశారు. ఆదివారం వారు ఒక ప్రకటనలో మాట్లాడుతూ ఎంపికైన క్రీడాకారులు ఈనెల 14 నుంచి 16 వరకు కడప జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. జూనియర్ బాలురకు సంబంధించి 1/1/2004 వ తేదీ తర్వాత జన్మించిన వారు అర్హులని, అదేవిధంగా సీనియర్ ఉమెన్స్ అందరూ అర్హులేనని, ఆధార్ కార్డు జిరాక్స్ ఫారం 5 సర్టిఫికెట్ తీసుకొని రావాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 8978137522, 8074793673కు సంప్రదించాలని తెలిపారు.

కళాజ్యోతి కార్యవర్గ సభ్యుడి మృతి తీరనిలోటు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని కళాజ్యోతిలో కొన్ని సంవత్సరాలుగా విశేష సేవలు అందించిన సి.వెంకటరామిరెడ్డి ఈనెల ఆరవ తేదీన గుండెపోటుతో మృతి చెందారు. సమాచారాన్ని అందుకున్న వారు ఆ కుటుంబానికి సంతాపం తెలిపి, ఆదివారం సంతాప సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు వెంకట నారాయణ, అధ్యక్షులు నారాయణ, కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ కళాజ్యోతి కార్యవర్గ సభ్యులైన వెంకటరామిరెడ్డి మృతి ఆ కుటుంబానికి, కళాజ్యోతికి తీరని లోటు అని తెలిపారు. తనదైన శైలిలో కళాజ్యోతికి విశేష సేవలు అందించి మంచి గుర్తింపును తెచ్చుకున్నారని తెలిపారు. అనంతరం వారి ఆత్మకు ఆ భగవంతుడు శాంతి చేకూర్చాలని 2 నిమిషాలు మౌనవహించారు. కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు జే.వేణుగోపాల్, ఆర్.వేణుగోపాల్, రామకృష్ణ, రమేష్ బాబు, సుందరేసన్, పెద్దారెడ్డి, రాంప్రసాద్, మోహన్ దాస్, మధుసూదన్ పాల్గొన్నారు.

కంటి చూపును ప్రసాదించడమే రోటరీ క్లబ్ లక్ష్యం..

క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు.. జయసింహా, నాగభూషణ

విశాలాంధ్ర-ధర్మవరం: కంటి చూపులు ప్రజలందరికీ ప్రసాదించడమే రోటరీ క్లబ్ ముఖ్య లక్ష్యం అని క్లబ్ అధ్యక్షులు బి.జయసింహా, కార్యదర్శి డి. నాగభూషణ, కోశాధికారి వై.సుదర్శన్ గుప్త పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో రోటరీ క్లబ్, శంకర కంటి ఆసుపత్రి- బెంగళూరు, జిల్లా ఆంధత్వ నివారణ సంస్థ-అనంతపురం జిల్లా వారి సహకారంతో ఉచిత కంటి ఆపరేషన్ల వైద్య శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా, దాతలుగా బందారు శ్రీనివాసులు పాల్గొన్నారు. అనంతరం జయసింహా, నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ రోటరీ క్లబ్ 1994లో ప్రారంభమైందని, నేటి వరకు రమారమి 36 వేల మందికి కంటి ఆపరేషన్లను నిర్వహించి కంటిచూపు అందించడం జరిగిం దన్నారు. ప్రతి ఒక్కరూ నేత్రదానం చేసి, రెండు జీవితాలలో వెలుగు నింపాలని పిలుపునిచ్చారు. ప్రతినెలా ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుం దని, ఇందుకు పేద ప్రజల స్పందన మాకు ఎంతగానో ఆనందాన్ని కలిగించిందని తెలిపారు. ఈ శిబిరానికి దాతలుగా కీర్తిశేషులు బందారు నారాయణమ్మ, కీర్తిశేషులు బందారు శివయ్య జ్ఞాపకార్థం కోడలు, కుమారుడు బందారు రత్నమ్మ, బందారు శ్రీనివాసులు ధర్మవరం వారు నిర్వహించడం పట్ల ప్రత్యేకంగా రోటరీక్లబ్ వారు కృతజ్ఞతలను తెలియజేశారు. అనంతరం దాతలతో పాటు బెంగళూరు శంకర కంటి ఆసుపత్రి డాక్టర్ మేరు, ఆసుపత్రి కోఆర్డినేటర్ శివ ప్రకాష్‌లు చేస్తున్న సేవలను గుర్తించి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కోశాధికారి సుదర్శన్ గుప్తా, ఆర్గనైజర్స్ సత్రశాల ప్రసన్నకుమార్, రమేష్ బాబు, శివయ్య, సోలిగాల్ల వెంకటేశు, బివి చలం, శ్రీనివాసల రెడ్డి,నరేందర్ రెడ్డి, పెరుమాళ్ళ దాస్, రామిరెడ్డి రామకృష్ణ, ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు నాగ రత్నమ్మ, ఇన్నర్ వీల్ క్లబ్బు ఐఎస్ఓ రాజేశ్వరి పాల్గొన్నారు.

ఖాదీ వస్త్రాన్ని ఉపయోగించండి

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రజలందరూ ఖాదీ వస్త్రాన్నే ఉపయోగించి ఖాదీ సొసైటీ తోర్పాటుకు సహాయ సహకారాలు అందించాలని ఖాదీ సొసైటీ కార్యదర్శి శ్రీనివాసరావు తెలిపారు. ఆదివారం ధర్మవరంలో గ్రామోద్యోగ ఖాదీ సిల్క్ సొసైటీ కార్యదర్శి ఆధ్వర్యంలో సిబ్బంది విద్యార్థులు స్థానికులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్ర మాదేశాల మేరకు ఈ ఖాదీ మహోత్సవాన్ని అక్టోబర్ 2 నుండి 30వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతోందన్నారు. వస్త్రంపై విద్యార్థులకు అవగాహన కల్పించడంతో పాటు క్విజ్, వ్యాసరచన, వ్యక్తిత్వపు పోటీలను కూడా నిర్వహించడం జరిగిందన్నారు. బహుమతులను కూడా పంపిణీ చేయడం జరిగిందన్నారు.